దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి: 3 | సంచిక : 207 | ఆదివారం 02. 8. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00


## ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం



**హైదరాబాద్ తొలి సమయం,**
హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, గృహని ర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరులతో చిట్ చాట్ నిర్వహించి పలు కీలక విషయాలను వెల్లడిం చారు. ధరణి పోర్టల్‌లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, గతంలో జరిగిన లోపాలను సరిచేస్తూ భూ భారతి నూతన విధానం కింద భూమి యజమానులకు పట్టాలు అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ధరణి ప్రారంభం నుంచి భూ భారతి పరిధిలోకి వచ్చే వరకు జరిగిన అన్ని భూ లావాదేవీలపై సమగ్ర విచారణ జరుపుతామని, పేదల భూములను అక్రమంగా కాజేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అంతేకాకుండా.. నిషేధిత జాబితాలో కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా చేర్చలేదని ఆయన తేల్చిచెప్పారు. రాష్ట్రంలో భూముల రీ-సర్వే వేగవంతంగా కొనసాగుతోందని, భూముల విలువల సవరణతో రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయం దాదాపు 20 శాతం వరకు పెరిగిం దని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 80 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, త్వరలోనే అసైన్డ్ భూములపై ఒక సమగ్ర విధాన నిర్ణయాన్ని ప్రకటిస్తామని చెప్పారు. ,

## వ్యవసాయ మార్కెట్లలో పూర్తి స్థాయి డిజిటలీకరణకు చర్యలు మంత్రి తుమ్మల



**హైదరాబాద్ తొలి సమయం,**
రాష్ట్రంలోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖను లక్ష్యం సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పారదర్శకంగా, సమర్థవ ంతంగా తీర్చిదిద్దేందుకు వేగంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖ పనితీరు, అభివృద్ధి పనులు, డిజిటలీకరణ, పత్తి కొనుగోళ్ల సన్నద్ధత, ఇంజినీరింగ్ పనులు, మార్కెట్ యార్డులలో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటు, ప్రత్యేక బృందాల తనిఖీలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 206 మార్కెట్ కమిటీలను పూర్తిస్థాయిలో ఆటోమేషన్ చేయాలని, ఇందుకు సంబంధించిన ప్రణాళికలు, టెండర్ ప్రక్రియలను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసి, సెప్టెంబర్ నుంచి అమలు ప్రారంభించాలని ఆయన సూచించారు. ప్రతి మార్కెట్ కమిటీలో సీసీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్స్, గేట్ ఎంట్రీ-ఎగ్జిట్ వ్యవస్థలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌పై అనుసంధానం చేయాలని, రవాణా శాఖలో అమలవుతున్న నంబర్ ప్లేట్ స్కానింగ్ విధానాన్ని మార్కెట్ యార్డుల్లో కూడా అమలు చేసి, ప్రతి వాహనం ప్రవేశం, నిష్క్రమణ, తూకం, లావాదేవీలన్నీ డిజిటల్ రూపంలో నమోద య్యేలా అవసరమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని ఐటీ విభాగా నికి మంత్రి తుమ్మల సూచించారు. ఇకపై మార్కెటింగ్ శాఖలో జరిగే అన్ని కొనుగోళ్లు పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహి ంచాలని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల ఏర్పాటు చేసిన ఏడు ప్రత్యేక తనిఖీ బృందాలు ఈ వారం నిర్వహించిన తనిఖీలపై రేపటిలోగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.



# ఉత్తర తెలంగాణ రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యం

### రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- గోదావరి నదిపై నిర్మితమైన వివిధ ప్రాజెక్టులను పరిశీలిస్తూ నీటి లభ్యత, ప్రవాహ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నాం
- మెజారిటీ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి
- కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు దశాబ్దాలుగా రైతులకు సాగునీరు అందిస్తున్నాం
- గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు దెబ్బతిన్నాయి
- జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ) మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయవద్దని చెప్పింది

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం..

- దేశంలో పేపర్ లీకేజీలను అరికట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ అమెండ్‌మెంట్ బిల్లు
- ఈ వారంలోనే పార్లమెంట్ ఆమోదించింది. .



**హైదరాబాద్ తొలి సమయం,**
దేశంలో పేపర్ లీకేజీలను అరికట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ అమెండ్‌మెంట్ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోదించారు. దీంతో ఇకపై ఈ బిల్లు చట్టంగా అమలులోకి రానుంది. 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్, 2026' పేరుతో రూపొ ందిన ఈ బిల్లును ఈ వారంలోనే పార్లమెంట్ ఆమోదించింది. అటు లోక్‌సభలో చర్చ అనం తరం ఆమోదం పొందగా, మరుసటి రోజు రాజ్య సభలో కూడా ఆమోదం లభించింది. దీంతో వెంటనే ఈ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు పంపింది ప్రభుత్వం. ఇటీవల నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన గురించి తెలిసిందే. ఈ ఉద్యమం నేపథ్యంలో కేంద్రం పేపర్ లీకేజీలను అరికట్టేలా కొత్త బిల్లును తీసుకొచ్చింది. ఇదే అంశంలో 2024లో తెచ్చిన బిల్లుకు సవరణలు తెస్తూ కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లును కాంగ్రెస్ సహా అనేక ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఈ బిల్లు ద్వారా పూర్తిస్థాయిలో పేపర్ లీకేజీలను అరికట్టలేమని ప్ర తిపక్షాలు వ్యాఖ్యానించాయి. అయితే, పేపర్ లీకేజీలను అడ్డుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందువల్లే కొత్త బిల్లును రూపొందించామని కేంద్రం సమర్థించుకుంది. కొత్త బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే కఠిన శిక్షలు, జరిమానాలు విధిస్తారు. ఈ బిల్లులోని ప్రధానాంశాలివి. పేపర్ లీకేజీ కేసులను విచారించేందుకు ప్రతి రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తారు. 90 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి, శిక్షలు విధించేలా ఈ కోర్టులు నిరంతరం పని చేస్తాయి. పాత బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే వ్యక్తిగతంగా రూ.10 లక్షల వరకు జరిమానా విధించేవారు.

## తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్.. ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలు ఖరారు

- ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 9 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరణ
- 7,437 పోస్టుల భర్తీ కోసం టీఎస్ఎల్‌పీఆర్‌బీ బుధవారం నోటిఫికేషన్‌లు జారీ
- పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ లపోస్టులే దాదాపు 7 వేల వరకు ఉన్నాయి.



## వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు

- యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కింది
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్
- ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారు
- "వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం.
- అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు
- సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు.
- వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు.
- 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు

# స్వర్ణాంధ్ర విజన్‌కు ఇదొక శుభదినం

### దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ

- భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని జాతికి అంకితం
- రూ.18వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం
- చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు.
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా, ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు
- అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం.
- భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం.
- 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి.
- మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి.



## అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ మెట్రోలో అవయవాల తరలింపు



**హైదరాబాద్ తొలి సమయం,**
అత్యవసర వైద్య చికిత్స కోసం అవయవాలు తరలించేందుకు హైదరాబాద్ మెట్రో అధికారులు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి నుంచి సికింద్రాబాద్ కిమ్స్‌కు గుండె, ఊపిరితిత్తుల్ని తరలించేందుకు సహకరించారు. వైద్యులు 14 కి.మీ దూరంలోని కిమ్స్‌కు కేవలం 25 నిమిషాల్లో వాటిని విజయవంతంగా చేర్చారు. అత్యవసర ఆరోగ్య కార్యక్రమాల కోసం మెట్రో మద్దతిస్తుందని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు. ప్రాణాలు కాపాడే వైద్య చర్యలకూ తమ వంతు సహకారం ఉంటుందన్నారు.

## ఈ20 పెట్రోల్‌ను బలవంతంగా రుద్దొద్దు

- ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్
- ఈ20 మిశ్రమ పెట్రోల్ ధరలను తగ్గించాలి
- మిశ్రమ ఇంధనానికి సంబంధించి ప్రధానికి వినతి పత్రాలు ఇచ్చేందుకు పాదయాత్ర చేపడతా
- ఇక్కడ ఉమ్మివేసి.. విదేశాల్లో పరిశుభ్రంగా ఉంటారా..?



## తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖకు రికార్డు స్థాయిలో ఆదాయం

- గత నెలలో జీఎస్టీ, వ్యాట్, ప్రొఫెషనల్ ట్యాక్స్ కలిపి రూ.7,865 కోట్లు వసూలు
- ఇది రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చరిత్రలోనే అత్యధిక ఆదాయం.
- గతేడాది జులైతో పోలిస్తే 19శాతం వృద్ధి ఉన్నట్లు అధికారులు వెల్లడి
- రాష్ట్ర వ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు రూ.5,819 కోట్లు వసూలయ్యాయి.
- జీఎస్టీ వృద్ధి రేటులో హరియాణా తర్వాత రెండో స్థానంలో తెలంగాణ

## తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలి: సీతక్క



**హైదరాబాద్ తొలి సమయం,**
ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి తల్లి, ప్రతి కుటుంబానికి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. తల్లి పాలు ప్రతి శిశువుకు తొలి హక్కు, ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ పోషకాహారమని పేర్కొన్నారు. పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలు శిశువుకు తొలి రోగనిరోధక టీకాలా పనిచేస్తాయని తెలిపారు. ప్రతి శిశువుకు పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించడం, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వడం, అనంతరం వయస్సుకు తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్లు తల్లిపాలను కొనసాగించడం ద్వారా పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు బలమైన పునాది ఏర్పడుతుందన్నారు.

## లక్ష డాలర్లు

- ఓపీటీ వీసాపై లక్ష డాలర్ల ఫీజుకు ట్రంప్ సర్కారు కసరత్తు




అమెరికాలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థులకు ట్రంప్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చే దిశగా అడుగులు వేస్తోంది. అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్య పూర్తి చేసిన తర్వాత అక్కడే ఉద్యోగం చేయాలనుకునే విదేశీ విద్యార్థులపై లక్ష డాలర్ల వరకు ఫీజు విధించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

## హైదరాబాద్‌ను ఇలా చూడటం నాకెంతో సంతృప్తినిచ్చింది : సీఎం రేవంత్

హైడ్రా పనితీరు గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్ చేశారు. క్యూర్ పరిధిని క్యూర్ చేస్తూ చెరువులకు జీవం పోస్తోందన్నారు. 'ఉప్పల్ నల్ల చెరువుకు జలకళ, వర్షాలతో చెరువుకు భారీగా వరద నీరు' అంటూ హైడ్రా ట్వీట్ చేసింది. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ.. 'చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న మన హైదరాబాద్‌ను చూడటం నాకెంతో సంతృప్తినిచ్చింది. హైదరాబాద్ క్యూర్ పరిధిని క్యూర్ చేసుకుంటూ.. మన చెరువులకు జీవం పోస్తూ.. భావి తరాలకు జీవంతో నిండిన భవిష్యత్తును అంకితం చేస్తోంది హైడ్రా. ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవానికి అహర్నిశలు శ్రమించిన హైడ్రా అధికారులకు, సిబ్బందికి నా హృదయపూర్వక అభినందనలు.

## తెలంగాణ బిడ్డకు ఎల్‌పిఎల్ గుర్తింపు

### కొలంబో కేపీఎస్ ఫ్రాంచైజి కి మెంటర్‌గా నియామకం



**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 1**
మా గ్రామానికి చెందిన ప్రముఖ క్రికెట్ కోచ్ జగదీష్ రెడ్డి అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. శ్రీలంకలో జరుగుతున్న ప్రతిష్ఠాత్మక లంకా ప్రీమియర్ లీగ్ ( ఎల్ పిఎల్)లో పాల్గొంటున్న కలంబో కేఏపీఎస్ ఫ్రాంచైజీ జట్టుకు మెంటార్ గాఆయననియమితులయ్యారు.క్రికెట్ కోచ్‌గా ఎన్నో సంవత్సరాల అనుభవం కలిగిన జగదీష్ రెడ్డి, దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో పలువురు క్రికెటర్లను తీర్చిదిద్దారు. ఆయన సేవలను గుర్తించిన కలంబో కే ఏ పీ ఎస్ యాజమాన్యం తమ జట్టుకు మెంటర్‌గా ఆహ్వానించింది. ఇటీవల కలంబో కే ఏ పీ ఎస్ తమ అధికారిక సోషల్ మీడియా వేదికల ద్వారా ఆయన జట్టులో భాగమైన విషయాన్ని ప్రకటించింది. ఈ నియామకం వ్యక్తిగత విజయమే కాకుండా, తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా మా గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయ ఫ్రాంచైజీ క్రికెట్ వరకు చేరుకున్న జగదీష్ రెడ్డి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు, క్రీడాభిమానులు, శిష్యులు మరియు స్నేహితులు జగదీ(్షెడ్డికిహృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఆగష్టు 1నుండి 7వరకు జరుగ నున్న ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు..



**తొలి సమయం మహబూబాబాద్ ఆగష్టు 1**
ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఆగస్టు 1 నుండి 7 వరకు మహబూబాబాద్ జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.ఈ సందర్భంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాల థీమ్ గురించి ఆమె సమాచారం ఇచ్చారు.. »»**Breastfeeding for a Sustainable Start in Life: Strengthen What Works**μμ(సుస్థిరమైన జీవితానికి తల్లిపాలతోనే ఉత్తమ ప్రారంభం -- ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్న కార్యక్రమాలను మరింత బలోపేతం చేద్దాం) అని పిలుపు ఇచ్చారు మహబూబాబాద్ జిల్లాలో ప్రస్తుతం 3,749 మంది గర్భిణీలు మరియు 2,607 మంది బాలింతలు ఉన్నారు తెలియ జేశారు పుట్టిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు ప్రారంభించడంమొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడంఆ తర్వాత అనుబంధ ఆహారంతో పాటు రెండేళు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడంవంటి ముఖ్యమైన అంశాలపై పూర్తి అవగాహన కల్పించబడుతుంది అన్నారు జిల్లాలోని 1,435 అంగన్వాడీ కేంద్రాలలో ఈ వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీలు, అవగాహన సమావేశాలుగర్భిణీలు మరియు బాలింతలతో ప్రత్యేక చర్చా కార్యక్రమాలుఆరోగ్య మరియు పోషకాహార సమగ్ర అవగాహన సదస్సులు ఈ కార్యక్రమాలలో గర్భిణీలు, బాలింతలు, వారి కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు అంగన్వాడీ కార్యకర్తలు భాగస్వాములై తల్లిపాల ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేయనున్నారు అని తెలియ జేశారు

## సదరం--యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాలి

- అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం
- యూడీఐడీ కార్డులు అందేలా చర్యలకు కలెక్టర్ ఆదేశాలు
- సదరం- యూడీఐడీ కార్డుల జారీపై సెర్ప్ సీఈఓ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



**తొలి సమయం మహబూబాబాద్ ఆగష్టు 1**
అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం-- యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. సదరం--యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌళిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రభుత్వం సదరం-- యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం-- యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో (ఇంచార్జ్ ) అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యస్ఫూర్తికి ఓటు హక్కు వజ్రాయుధం

- అర్హులైనప్రతి ఓటర్ శ్రద్ధతో ఓటు నమోదు చేయించుకోవాలి.
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 1** తోమాలపల్లిశాఖాపూరు,రాంపూర్ జనంపల్లి లో గ్రామంలో పర్యటించి" సర్"ప్రక్రియను పరిశీలించిన మాజీ మంత్రివర్యులు.గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పారదర్శక ఓటు... బలోపేత ప్రజాస్వామ్యం అని భాధ్యతగా అర్హులైన ఓటర్లు విధిగా ఓటు నమోదుచేయించు కోవాలని పిలుపునిచ్చారుబి.ఆర్.ఎస్ పార్టీ మాలపల్లి,శాఖాపూర్ వై,రాంపూర్,జనంపల్లి, బిఎల్ఎ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓటర్ జాబితా సవరణను ఉద్యమస్ఫూర్తితో పాల్గొని ప్రజాస్వామ్య పాలనకు నాంది పలకాలని తోమాలపల్లిశాఖాపూరు,రాంపూర్ జనంపల్లి లో పర్యటించి గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సర్ ప్రక్రియకు గడువు ముగుస్తున్నందున బి.ఎల్. ఓలు,బి.ఆర్.ఎస్ బి.ఎల్. ఏలు మరియు బి.ఆర్.ఎస్ శ్రేణులు చురుకుగా పాల్గొని అర్హులైన ప్రతి ఓటర్ తుది జాబితాలో ఉండేవిధంగా కృషి చేయాలని ఆదేశించారుగౌరవ నిరంజన్ రెడ్డి వెంట మండల అధ్యక్షులు వనం రాములు కర్రస్వామి ఎద్దుల



సాయినాథ్ గోవిందు పాతపల్లి రాజశేఖర్, మధు, వీరస్వామి, గోనెల గణేష్ మూర్తి,సాయిచారి, వసంత్ గౌడ్, వై,మర్యాద రవీందర్ రెడ్డి,నాగిరెడ్డి,కోట్ల బాల్ చంద్రా రెడ్డి,మన్నెం నాయుడు, సందీప్ రెడ్డి,మోహన్ రెడ్డి,శంకర్ రెడ్డి,గోవిందు, మహాదేవుడు, జలివాల రాజు, జలివాల విష్ణు,గువ్వల వెంకటేష్, పరమేష్ ,రాంపూర్ నాయకులు బస్వారాజు, శివరాజు, హర్షవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, మొగిలి గోకరయ్య, రాజు, మల్లికార్జున్ ,కొండల్, మన్యం, మల్లేష్, రాజ వర్ధన్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తల్లి పాలే అమృతం.. శిశువుకు తొలి టీకా

**మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి**


**తొలి సమయంమరిపెడ/ మహబూబాబాద్ జిల్లా ఆగస్టు 01:**
శిశువుకు తల్లిపాలే అమృతమని, పుట్టిన వెంటనే బిడ్డకు అందించే ముర్రుపాలే ప్రకృతి ప్రసాదించిన తొలి టీకా అని మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి స్పష్టం చేశారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల (ఆగస్టు 1 నుండి 7) ప్రారంభం సందర్భంగా శనివారం మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపు ఇచ్చే పసుపు రంగు ముర్రుపాలు ఎంతో



పవిత్రమైనవని, ఇవి శిశువులో రోగనిరోధక శక్తిని పెంచి భవిష్యత్తులో డయేరియా, నిమోనియా వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా రక్షణ కవచంలా కాపాడతాయని వివరించారు. ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తేనె లేదా నీరు కూడా పట్టించాల్సిన అవసరం లేదన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ ఎల్లమ్మ మాట్లాడుతూ.. తల్లులు ఎలాంటి మూఢనమ్మకాలను నమ్మకుండా ముర్రుపాలను బిడ్డకు పట్టించాలని కోరారు. ఆరు నెలల తర్వాత అదనపు పౌష్టికాహారంతో పాటు కనీసం రెండేళ్ల వరకు తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లల మేధోశక్తి, శారీరక ఎదుగుదల అద్భుతంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, ఏఎన్ఎం ఝాన్సీ, ఆశా కార్యకర్త లలిత, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు పాల్గొన్నారు.

## కష్టపడితే ఏదైనా సాధ్యమే: రైతు బిడ్డ నుంచి అడ్వకేట్ జూనియర్ ఆర్టిస్టు నుంచి హీరో వరకు

**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 1**
వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, వై. షాకాపూర్ గ్రామానికి చెందిన కె. మధుసూదన్ రెడ్డి (తండ్రి: రామ్ రెడ్డి) తన కృషి, పట్టుదలతో జీవితంలో అరుదైన విజయాలను అందుకుంటూ ముందుకు సాగుతున్నారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన మధుసూదన్ రెడ్డి, ఒకవైపు లా విద్యార్థిగా తన చదువును కొనసాగిస్తూనే, మరోవైపు కళలపై ఉన్న ఆసక్తిని అవకాశంగా మలుచుకున్నారు. చిన్న ఆర్టిస్టుగా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఆయన, ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లను ఎదుర్కొంటూ జూనియర్ ఆర్టిస్టుగా సినీ రంగంలో అడుగుపెట్టారు.ఎలాంటి సినీ నేపథ్యం, ప్రత్యేక మద్దతు లేకుండానే తనప్రతిభ,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిన మధుసూదన్ రెడ్డి, "తనకు తానే పోటీ" అనే మాటను మరోసారి నిజం చేశారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఒక సాధారణ యువకుడు, తన కలలను సాకారం చేసుకోవడానికి చేసిన నిరంతర కృషి నేడు ఆయనను బిగ్ స్క్రీన్ వరకు తీసుకు వచ్చింది. లా విద్యను అభ్యసిస్తూ, సమాజ సేవ పట్ల ఆసక్తిని పెంపొందించుకున్న ఆయన, న్యాయవాదిగా తన బాధ్యతలను నిర్వర్తిస్తూనే కళారంగంలో కూడా తనదైన ముద్ర వేయడానికి ప్రయత్నిస్తున్నారు. తన ప్రతిభతో, పట్టుదలతో ఒక్కో మెట్టు ఎక్కుతూ విజయాలను అందుకుంటున్నారు.తాను నటించిన " ఎల్ జి బి టి -- ఏ లీగల్ బాటిల్ " చిత్రం ప్రేక్షకుల ఆదరణతో విజయవంతంగా ప్రదర్శితమవుతూ, తాజాగా 50 రోజుల విజయోత్సవాన్ని జరుపుకుంటోంది. ఈ సందర్భంగా చిత్ర బృందానికి, అభిమానులకు, అలాగే తన ప్రయాణంలో తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ మధుసూదన్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మరుమూల పల్లెటూరి నుంచి వచ్చిన నాకు లభించిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగంచేసుకున్నాను. ఎలాంటి అండదండలు లేకపోయినా, కష్టపడితే ఏదైనా సాధించవచ్చని నా ప్రయాణం నిరూపిస్తోంది. నాపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటాను" అని పేర్కొన్నారు.వై. షాకాపూర్ గ్రామానికి చెందిన ఈ యువ అడ్వకేట్, నటుడి విజయగాథ నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. చదువుతో పాటు తమ అభిరుచులను కొనసాగిస్తూ, కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని మధుసూదన్ రెడ్డి మరోసారి నిరూపించారు." ఎల్ జి బి టి -- ఏ లీగల్ బాటిల్ " చిత్రం 50 రోజుల విజయోత్సవం సందర్భంగా మధుసూదన్ రెడ్డికి అభిమానులు, గ్రామస్థులు, న్యాయవాదులు మరియు సినీప్రముఖులుశుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.




## పాత కూరగాయల మార్కెట్ కూల్చివేతను ఖండించిన అఖిలపక్ష నాయకులు


**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 01:**
స్థానిక పాత కూరగాయల మార్కెట్‌లోని దుకాణాలను శనివారం తెల్లవారుజామున మున్సిపల్ అధికారులు పోలీసుల బందోబస్తుతో బుల్డోజర్ల ద్వారా కూల్చివేయడానికి ప్రయత్నించగా, అఖిలపక్ష నాయకులు, వ్యాపారులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు అబ్దుల్ నబీ, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, మన్యం మోహన్‌రావు, ఎస్‌కే ఖాదర్ కూల్చివేతను అడ్డుకునే ప్రయత్నం చేశారు. అనంతరం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు దిండిగాల రాజేందర్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, కొక్కు సారంగపాణి, బీజేపీ నాయకులు మావునూరి మాధవ్, గోపాలకృష్ణతో పాటు కూరగాయల వ్యాపారులు గౌస్, జానీ, ఖాజా, రాజేష్, ఖాదర్ తదితరులు కూల్చివేతను తీవ్రంగా ఖండించారు. సరైన నోటీసులు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా వ్యాపారుల దుకాణాలను కూల్చివేయడం అన్యాయమని పేర్కొంటూ, మున్సిపల్ అధికారులు కూల్చివేత చర్యలను వెంటనే నిలిపివేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు.



# సింగరేణి కార్మికుల గ్రాట్యుటీ బకాయిలు చెల్లించాలి

**బట్టి విక్రమార్కకు గుమ్మడి నరసయ్య వినతి.**

**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 01:**
సింగరేణి మాజీ కార్మికులకు 2017--18 సంవత్సరానికి సంబంధించిన గ్రాట్యుటీ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం శనివారం హైదరాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా గుమ్మడి నరసయ్య, మల్లెల వెంకటేశ్వర్లు, టీయూసీఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ, 2017-



-18లో పదవీ విరమణ చేసిన సుమారు 3,200 మంది సింగరేణి కార్మికులకు గ్రాట్యుటీ బకాయిలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ ఇప్పటికీ అందలేదని తెలిపారు. అదే కాలంలో పదవీ విరమణ చేసిన అధికారులకు గ్రాట్యుటీ చెల్లించారని, కార్మికులను మాత్రం విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాజీ కార్మికులకు న్యాయం చేయాలని, గ్రాట్యుటీ బకాయిలు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి, సింగరేణి చైర్మన్‌కు పంపిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు ప్రతినిధి బృందం తెలిపింది.

## రేగాకాంతారావుపై నమోదైన కేసును ఖండించిన బీఆర్ఎస్ నేతలు

**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు,01;**
మాజీ విప్, బీఆర్‌ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు రేగాకాంతారావుపై హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్‌ఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. ఇది రాజకీయ కుట్రలో భాగమేనని, సంబంధిత అంశంపై నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి బి జి కె ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్, నారాపాక వసంత్, గాజీ, రాజ్‌కోటి, రాచపల్లి శ్రీను, సనా రాజేష్, మహేష్, జలీల్, బీఎస్‌ఆర్, మునిగంటి శివ తదితరులు పాల్గొన్నారు.



## గార్లలో శాతవాహన ఎక్స్‌ప్రెస్ నిలుపుదలకు ఎంపీ బలరాం నాయక్ లేఖ.



**తొలి సమయం, గార్ల, ఆగస్టు, 01:**
గార్ల రైల్వే స్టేషన్‌లో శాతవాహన ఎక్స్‌ప్రెస్ (12713/12714)కు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని మహబూబాబాద్ ఎంపీ పోరికే బలరాం నాయక్ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌తో పాటు సంబంధిత అధికారులకు లేఖ రాశారు. గార్ల మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ధనియాకుల రామారావు ఆధ్వర్యంలో ఈ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సికింద్రాబాద్--విజయవాడ మార్గంలో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఏకైక రైల్వే స్టేషన్ గార్ల కావడంతో శాతవాహన ఎక్స్‌ప్రెస్‌కు ఇక్కడ నిలుపుదల కల్పించాలని కోరారు. అలాగే గార్ల రైల్వే స్టేషన్‌ను అమృత్ భారత్ పథకంలో చేర్చి ఆధునికీకరించడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సందర్భంగా ధనియాకుల రామారావు, గోసు నాగేశ్వరరావు తదితరులు గార్ల రైల్వే స్టేషన్ అభివృద్ధి అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

## అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు





**తొలి సమయం, కారేపల్లి; ఆగస్టు, 01:**
ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కారేపల్లి మండలం వెంకటీయ్య తండాలోని గిద్దవారిగూడెం--2 అంగన్వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ జర్పుల శాంతి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన వెంటనే శిశువుకు ముర్రుపాలు పట్టించడం, తొలి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువుకు అవసరమైన పోషకాలు అందడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఆమె తెలిపారు. తల్లిపాలు శిశువుకు తొలి ఆహారం, తొలి టీకా, ప్రకృతి ప్రసాదించిన అమృతమని పేర్కొన్నారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగించుకుని ప్రతి తల్లి శిశువుకు తల్లిపాలను అందించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలుతీసుకోవాలి

**పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు.**



**తొలి సమయం పెబ్బేరు ఆగస్టు 1**
సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేసిన పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సర్పంచ్ కుమారుడు చంద్రాస్ రెడ్డి అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ నాయకులు పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ ను కలిసి పోలీస్ స్టేషన్ లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు చేసిన సర్పంచ్ కుమారుడు చంద్రాస్ రెడ్డి అనే వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి సురేందర్ గౌడ్,రామన్ గౌడ్,వెంకటేష్ సాగర్, బూరమోని రాములు యాదవ్,జైపాల్ రెడ్డి,కావలి బాలస్వామి,రణధీర్ రెడ్డి,ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్,సింగిల్ విండో డైరెక్టర్పెద్దింటిచంద్రయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్, మాజీ డైరెక్టర్ రాముడు,ఎస్సీ సెల్ మండల నాయకులు దారపోగు వెంకటేష్,బెరికి లక్ష్మయ్య,దాది రాముడు, మాల సతీష్,దేవర్ల బీసుపల్లి, మండ్ల నరేష్,శివ,శ్రీకాంత్,సంజీవ్,రాజశేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కార్యాచరణ చేపట్టాలి

**అజ్మీర తుకారా.**

**తొలి సమయం, ఇల్లందు ;ఆగస్టు, 01:**
ఇల్లందు సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ అజ్మీర తుకారాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పటిష్ఠ కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులు డి. ఫుల్ సింగ్‌కు సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక దృష్టి సారించి



అదనపు బోధన, నిరంతర మూల్యాంకనం, తల్లిదండ్రులతో సమన్వయం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమని



పేర్కొంటూ, పిల్లల చదువుపై నిరంతరం శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. ఫుల్ సింగ్, సీనియర్ ఉపాధ్యాయులు బి. రవీందర్, ఎ. శ్రీనివాసరావు, క్లాస్ టీచర్లు జరీనా, ఉషా, ఇతర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మెడికల్ కౌన్సిల్ నిబంధనలు ఉల్లంఘించిన నందిని

- **ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సీజ్**
- **అక్రమ వైద్య సేవలపై కఠిన చర్యలు**
- **మరిపెడలో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆకస్మిక తనిఖీలు**

**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ, ఆగస్టు 1:**
మహబూబాబాద్ జిల్లాలో అక్రమంగా వైద్య సేవలు అందిస్తున్న కేంద్రాలపై జిల్లా వైద్యారోగ్యశాఖ చర్యలు ప్రారంభించింది. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ మరిపెడ మండలంలోని బంగ్లా ప్రాంతంలో నిర్వహిస్తున్న నందిని ఫస్ట్ ఎయిడ్ సెంటర్పై






ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధంగా ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో రోగులకు సూదులు వేయడం, యాంటీబయాటిక్స్‌తో పాటు ఇతర ప్రిస్క్రిప్షన్ మందులు అందించడం గుర్తించారు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు నిబంధనల ఉల్లంఘన కారణంగా నందినిఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను వెంటనే సీజ్ చేసి, నోటీసు అతికించారు. అలాగే సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రవి రాథోడ్ మాట్లాడుతూ, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో గాయాలకు ప్రాథమిక చికిత్స అందించడం, కట్టు కట్టడం, జ్వరం వంటి సాధారణ సమస్యలకు మాత్రమే సేవలు అందించాల్సి ఉంటుందని తెలిపారు. ఎలాంటి సూదులు వేయడం, వ్యాధులను నిర్ధారించడం (డయాగ్నసిస్), ప్రిస్క్రిప్షన్ మందులు ఇవ్వడం చట్టబద్ధం కాదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన వైద్యులు లేకుండా చికిత్స చేయడం ప్రజారోగ్యానికి ముప్పుగా మారడమే కాకుండా చట్టరీత్యా నేరమని ఆయన హెచ్చరించారు. ప్రజలు తప్పనిసరిగా గుర్తింపు పొందిన, అర్హత కలిగిన వైద్యుల వద్దనే చికిత్స పొందాలని సూచించారు. జిల్లాలో అక్రమంగా వైద్య సేవలు అందిస్తున్న కేంద్రాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్ఓ స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో వైద్య బృంద సభ్యులు మనోహర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కిషోర్ మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.

**తొలి సమయం, వనపర్తి, ఆగస్ట్ 01**
వనపర్తి పట్టణంలోని 9వ వార్డు, లక్ష్మీనరసింహ కాలనీలో స్వర్గీయ కిషోర్ మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి స్వయంగా పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కుటుంబ సభ్యులు





ధైర్యంగా ఉండాలని, తాము ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ వారి బాధలో పాలుపంచుకున్నారు. కిషోర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. గౌరవ మాజీ మంత్రిగారి వెంట చీర్ల శ్రీనివాసులు, కుమార్ భెదడి , సన్యం సూర్యనారాయణ గౌడ్ , వేముల గోపాల్, కాసోజు మహేష్ , తిమ్మయ్య, శంకర్, ఆవుల రమేష్, కొముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలి -సిపిఎం

**తొలి సమయం, వనపర్తి, ఆగస్టు 01**
సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం రోజు సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దవాచి పల్లి, దొండాయిపల్లి, కొత్తపేట గ్రామంలో సిపిఎం పార్టీ మండల నాయకులు, భీమయ్య, దేవేందర్ సూర్యవంశం రాము కలిసి ప్రభుత్వ పాఠశాలలను సర్వే నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారుతున్న కనీసం ప్రభుత్వ పాఠశాలల సమస్యలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, విద్యార్థులకు చదువు చెప్పడం కోసం ఉపాధ్యాయులు లేక మూడు తరగతులను కలిసి ఒకే క్లాసులో కూర్చోబెట్టి విద్యను బోధించడం జరుగుతుందని అన్నారు, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా తరగతి గదులను నిర్మించాలని, పాఠశాలలు ప్రారంభమై 45 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు విద్యార్థులకు యూని ఫామ్స్ అందించకపోవడం చాలా అన్యాయం అని అన్నారు, ప్రభుత్వాలు, అధికారులు విచ్చలవిడిగా ప్రైవేటు



పాఠశాలలకు అనుమతులు ఇస్తూ, పేదలకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తున్నారని అన్నారు, ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్యాలయాల్లో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో విద్యార్థులను తల్లిదండ్రులను ప్రజాస్వామిక వాదులను కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు.

తొలి సమయం

GENERAL

ఆదివారం
02. 8. 2026
tholi samayam





# 'శ్రీనివాస మంగాపురం'తో ఆకట్టుకున్న జయకృష్ణ–రాషా తడాని

### లవ్, యాక్షన్, ఎమోషన్స్‌తో అలరించిన అజయ్ భూపతి చిత్రం

**హైదరాబాద్, ఆగస్టు 1** ఘట్టమనేని కుటుంబం నుంచి హీరోగా పరిచయమైన జయకృష్ణ, ప్రముఖ నటి రవీనా టండన్ కుమార్తె రాషా తడాని జంటగా నటించిన 'శ్రీనివాస మంగాపురం' చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆర్ఎక్స్ 100, మంగళవారం చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ చిత్రం ప్రేమ, యాక్షన్, కుటుంబ భావోద్వేగాల మేళవింపుగా రూపొందింది. తిరుపతి నేపథ్యంలో సాగే ఈ కథలో నగరానికి వచ్చిన శ్రీను (జయకృష్ణ) ప్రభావశీలి పెద్దిరెడ్డి (శ్యామ్) కుమార్తె మంగ (రాషా తడాని)ని ప్రేమిస్తాడు. ఆమె జీవితానికి సంబంధించిన ఓ రహస్యం వెలుగులోకి రావడంతో కథ ఆసక్తికర మలుపులు తిరుగుతుంది. శ్రీను గతం, మంగతో ఉన్న అనుబంధం, వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి మధ్య జరిగిన సంఘటనలు చివరికి కథను భావోద్వేగభరిత క్లైమాక్స్‌కు తీసుకెళ్తాయి. సినిమా తొలి భాగం ప్రేమకథ, పాటలు, కామెడీతో సాగగా.. ద్వితీయార్థంలో ఫ్లాష్‌బ్యాక్, యాక్షన్, ఎమోషనల్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. దర్శకుడు అజయ్ భూపతి ఈసారి ప్రయోగాల కంటే కమర్షియల్ అంశాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. కథలో కొత్తదనం తక్కువగా ఉన్నప్పటికీ, భావోద్వేగాలు, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు బలం చేకూర్చాయి. హీరో జయకృష్ణ తొలి చిత్రంలోనే మంచి నటన కనబరిచారు. ముఖ్యంగా భావోద్వేగ, యాక్షన్ సన్నివేశాల్లో ఆకట్టుకున్నారు. రాషా తడాని తన అందం, అభినయంతో ప్రేక్షకులను మెప్పించారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోహన్ బాబు తన అనుభవంతో పాత్రకు బలం చేకూర్చగా, శ్యామ్ ప్రతినాయకుడిగా ఆకట్టుకున్నారు. బ్రహ్మాజీ, నరేష్‌ల హాస్య సన్నివేశాలు వినోదాన్ని పంచాయి. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమాకు మరో ప్రధాన బలంగా నిలిచాయి. నిర్మాణ విలువలు, ఛాయాగ్రహణం కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. మొత్తంగా 'శ్రీనివాస మంగాపురం' ప్రేమ, యాక్షన్, భావోద్వేగాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరిస్తోంది. కొత్త జంట జయకృష్ణ--రాషా తడాని నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

# దృశ్యకావ్యంలా 'రామాయణ' ట్రైలర్





### హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో నితీశ్ తివారీ మాయాజాలం..

## రణ్‌బీర్, యశ్ పాత్రలు హైలైట్

ముంబై., **ఆగస్టు 1** భారతీయ ఇతిహాసాల్లో చిరస్థాయిగా నిలిచిన రామాయణం మరోసారి వెండితెరపై అద్భుత దృశ్యకావ్యంగా ఆవిష్కృతం కానుంది. దర్శకుడు నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ' ట్రైలర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అత్యున్నత నిర్మాణ విలువలు, హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్, అద్భుత గ్రాఫిక్స్‌తో రూపొందిన ట్రైలర్ సినిమాపై భారీ అంచనాలను మరింత పెంచింది. ట్రైలర్ ప్రారంభంలో 'దేవలోకం.. భూలోకం.. పాతాళలోకం.. ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం.. రావణ రాజ్యం' అనే డైలాగ్‌తో రావణుడి పాత్రలో యశ్‌ను పరిచయం చేశారు. అనంతరం 'చీకట్లను పారదోలేందుకు ప్రతి యుగంలోనూ శ్రీమహావిష్ణువు అవతరిస్తాడు' అనే నేపథ్యంతో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్‌ను చూపించిన తీరు ఆకట్టుకుంటోంది. ప్రశాంతత, ధర్మనిష్ఠను ప్రతిబింబించే రాముడిగా రణ్‌బీర్ నటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీతారాముల కల్యాణం, వనవాసం, రావణుడితో యుద్ధం వంటి కీలక ఘట్టాలను విజువల్ వైభవంతో ఆవిష్కరించారు. సాధారణంగా మృదుస్వభావిగా కనిపించే సీతాదేవిని ఈ చిత్రంలో ఖడ్గం పట్టిన యోధురాలిగా చూపించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. పుష్పక విమానాన్ని భారీ తామరపువ్వు ఆకారంలో డిజైన్ చేయగా, జటాయువు, ఐరావతం వంటి పాత్రలను అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్‌తో తీర్చిదిద్దారు. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవీ దూబే, భరతుడిగా ఆదినాథ్ కొఠారే, కైకేయిగా లారా దత్త, మంథర పాత్రలో శీబా చద్దా తమ పాత్రలకు న్యాయం చేసినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. శూర్పణఖ పాత్రలో రకుల్ ప్రీత్ సింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా, వివేక్ ఒబెరాయ్ విద్యుజ్జిహ్వా పాత్రలో కనిపించారు. పరశురాముడి పాత్రలోనూ రణ్‌బీర్ కనిపించడం ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా మారింది. ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు హాన్స్ జిమ్మర్, ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ అందించిన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు మరింత బలం చేకూర్చింది. విజువల్స్‌కు తగ్గట్టుగా సంగీతం ప్రతి సన్నివేశాన్ని మరింత భావోద్వేగంగా మలిచింది. దాదాపు రూ. 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తొలి భాగం ఈ ఏడాది దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రామానంద్ సాగర్ రూపొందించిన రామాయణం ధారావాహికలో రాముడిగా నటించిన అరుణ్ గోవిల్ ఈ చిత్రంలో దశరథుడి పాత్రలో కనిపించనున్నారు. ట్రైలర్ విడుదలతో భారతీయ సినీ ప్రేక్షకుల్లో ఈ చిత్రంపై అంచనాలు మరింత పెరిగాయి.

# ఆస్ట్రేలియా వెకేషన్‌లో త్రిష..

### ఒక్క క్యాప్షన్‌తో మొదలైన చర్చ



స్టార్ హీరోయిన్ త్రిష తాజాగా చేసిన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ధనుష్‌తో మ–రోసారి వెంకీ అట్లూరి.. ధనుష్ 'సార్' సినిమాతో తెలుగు, తమిళ ప్రేక్షకులను ఒకేసారి ఆకట్టుకున్న దర్శకుడు వెంకీ అట్లూరి. తమిళ స్టార్ ధనుష్‌తో మరోసారి జతకట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని వెంకీ అట్లూరి తాజాగా ఓ ఇంటర్వ్యూలో అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే ధనుష్‌కు కొత్త కథకు సంబంధించిన స్టోరీ లైన్ వినిపించానని, ఆయన నుంచి సానుకూల స్పందన లభించిందని వెంకీ తెలిపారు. ప్రస్తుతం తాను తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా విడుదలైన తర్వాత ఈ కథపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి ప్రీ-ప్రొడక్షన్ పనులు ప్రారంభిస్తానని చెప్పారు. ఈసారి ధనుష్‌ను పూర్తిగా భిన్నమైన అవతారంలో చూపించబోతున్నట్లు వెంకీ అట్లూరి వెల్లడించారు. 'పోలీస్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమా రూపొందనుంది. కథలో బలమైన భావోద్వేగాలతో పాటు కమర్షియల్ అంశాలకు కూడా పెద్దపీట వేయనున్నాం' అని చెప్పారు. గతంలో వెంకీ అట్లూరి దర్శకత్వంలో ధనుష్ నటించిన 'సార్' (ఋుఫ్రూల) చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకోవడంతో పాటు బాక్సాఫీస్ వద్ద కూడా మంచి విజయాన్ని సాధించింది. ముఖ్యంగా విద్యా వ్యవస్థ నేపథ్యంలో రూపొందిన ఆ చిత్రం ఇద్దరికీ మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ఇప్పుడు అదే విజయవంతమైన కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నటీనటులు, నిర్మాత, షూటింగ్ షెడ్యూల్ వంటి పూర్తి వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ప్రస్తుతం వెంకీ అట్లూరి 'విశ్వనాథ్ అండ్ సన్స్' పనులతో బిజీగా ఉండగా, ధనుష్ కూడా వరుస చిత్రాలతో తీరిక లేకుండా ఉన్నారు. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో రానున్న కొత్త సినిమా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...